క్లుప్తంగా

గ్రంథాలయాల అభివృద్ధికి చర్యలు



ముక్కామల శాఖా గ్రంథాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా గ్రంథాలయాధికారి శేఖర్‌బాబు

పెరవలి: జిల్లాలో శాఖా గ్రంథాలయాలను సాంకేతింగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకున్నామని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా గ్రంథాయాల అధికారి ఎం.శేఖర్‌బాబు తెలిపారు. మండలంలో పెరవలి, తీపర్రు, ముక్కామల శాఖా గ్రంథాలయాలను ఆయన తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. అనంతరం పుస్తక నిక్షిప్త కేంద్రాలను పరిశీలించారు. విజ్ఞాన గనులను పాఠకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకు ఎం.వెంకటేశ్వర్లు, జయలక్ష్మి, వెంకటేశ్వరరావు, బీడీసీలు పాల్గొన్నారు.

విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన

గోపాలపురం: వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను పెంచుతుందని తద్వారా మంచి ఆలోచనలు చేయడానికి అవకాశం ఉంటుందని మండల విద్యాశాఖ అధికారి జి.శ్రీనివాసరావు అన్నారు. గోపాలపురం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాలలో గురువారం బాలికల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఆయన పరిశీలించారు. ఎంఈఓ శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ తాళ్లూరి ఉమాదేవి, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రదర్శన తిలకించారు. ఈ కార్యక్రమంలో శర్వాణి హైస్కూల్ ప్రిన్సిపాల్ రాపాక ఫణికిషోర్, మాజీ ఎంపీటీసీ పైడి దొరబాబు ఉన్నారు.

నేడు కొవ్వూరులో మిధున్‌రెడ్డి సమీక్ష

కొవ్వూరు: ఉభయ గోదావరి జిల్లాల వైఎస్సార్ సీపీ రీజనల్ కో–ఆర్డినేటర్ పెద్దిరెడ్డి మిధున్‌రెడ్డి శుక్రవారం ఉదయం తొమ్మిది గంటలకు పట్టణంలో మంత్రి క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. మండలాల వారీగా పార్టీ పరిస్థితి, రానున్న రోజుల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారు. వైఎస్సార్ సీపీ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు గ్రామ కమిటీ కన్వీనర్లు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, అనుబంధ విభాగాల నాయకులు పాల్గొనున్నారు.



హై..హై.. జగనన్నా..



జై జగన్ అంటూ రయ్ రయ్ మంటూ

గుండెల్లో గూడు కట్టిన అభిమానం

తమ సొంతింటి కలను సాకారం చేసిన జగనన్నపై జనం అభిమానం వెల్లువెత్తింది. 'నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు' పథకంలో నిర్మించిన జగనన్న ఇళ్ల ప్రారంభోత్సవానికి గురువారం కాకినాడ జిల్లా సామర్లకోట వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి జనం బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా పూలు జల్లుతూ స్వాగతించారు. ప్లకార్డులలో పలు నినాదాలు రాసి తమ ఆప్యాయతను చాటుకున్నారు. ఆయన ప్రసంగిస్తున్నంత సేపూ చప్పట్లు కొడుతూ, జై జగన్ నినాదాలు చేస్తూ, తమ సెల్‌ఫోన్లలో ఫొటోలు తీసుకుంటూ మురిసిపోయారు. తమ గుండెల్లో గూడు కట్టిన అభిమానాన్ని పలు రకాలుగా ప్రదర్శించారు. - సామర్లకోట



కలల లోగిళ్లకు గలగలా నవ్వుతూ..



క్లిక్‌మన్న అభిమానం



పూలకించిన ఆప్యాయత



పుట్టింటి పట్టుచీర



జగన్ మామకు జైజై

జన సునామీ

7వ పేజీ తరువాయి

ప్రశంసించడం పార్టీ శ్రేణుల్లో జోష్ నింపింది. చంద్రబాబు ఇటీవల పెద్దాపురం వచ్చినప్పుడు జగన్ ముఖం చూస్తే ఓట్లేయరన్న విషయాన్ని ప్రస్తావించి.. 'జగన్ అలా కనిపిస్తున్నారా?' అని దొరబాబు ప్రజలను ప్రశ్నించారు. చంద్రబాబును చూస్తే స్కాములు.. జగన్‌ను చూస్తే స్కీములు గుర్తుకు వస్తాయంటూ వారికి చురకలు అంటించినప్పుడు సభా ప్రాంగణంలో జై జగన్ అనే నినాదాలు మిన్నంటాయి.

అందరితో మమేకమవుతూ..

సామర్లకోటలో జగనన్న లే అవుట్‌లో ఇళ్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడంలో కలెక్టర్ కృతికా శుక్లా చూపిన చొరవను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రశంసించారు. కార్యక్రమం అనంతరం సొంతంగా తయారు చేయించిన ఇంటి నమూనాను సీఎంకు కలెక్టర్ కృతికా శుక్లా అందచేశారు. ప్రసంగం అనంతరం వేదిక పైకి వచ్చిన మహిళలు సెల్ఫీ దిగేందుకు ప్రయత్నించే సందర్భంలో వీలు కాకపోవడంతో.. సీఎం జగనే స్వయంగా మొబైల్ అందుకుని సెల్ఫీ తీయడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయింది. పెద్దాపురం నియోజకవర్గంలోని పలు సమస్యలను సీఎం దృష్టికి తీసుకురావడం ద్వారా నిధులు రాబట్టడంలో దొరబాబు కృతకృత్యులవ్వడం పార్టీ కేడర్‌లో జోష్ నింపింది. లబ్ధిదారులైన మహిళలతో గృహ ప్రవేశం చేసిన దగ్గర నుంచి ప్రసంగం ముగించి వేదిక దిగే వరకు సీఎం ముఖంలో చెరగని చిరునవ్వులే కనిపించాయి. ప్రజలను పలకరిస్తూ అభివాదాలు చేస్తూ ముందుకు సాగారు. రెండుమూడు పర్యాయాలు వాయిదా పడిన సామర్లకోట కార్యక్రమం నభూతో.. అనే రీతిలో విజయవంతం కావడం అటు జిల్లా యంత్రాంగం, ఇటు పార్టీ శ్రేణుల్లో ఉత్తేజాన్ని నింపింది. సీఎం పర్యటన సందర్భంగా హెలిపాడ్ నుంచి ఆంజనేయ స్వామి ఆలయం, అక్కడి నుంచి ఈటీసీ సెంటర్, జూనియర్ కాలేజీ, మరోవైపు సామర్లకోట – పెద్దాపురం, సామర్లకోట – కిర్లంపూడి ప్రధాన రహదారుల వెంబడి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తప్పెటగుళ్ల వంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

నేతలు హాజరు

సీఎం పర్యటనలో మంత్రులు జోగి రమేష్, దాడిశెట్టి రాజా, డాక్టర్ సీదిరి అప్పలరాజు, పినిపే విశ్వరూప్, చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, ఎంపీలు పెద్దిరెడ్డి మిధున్‌రెడ్డి, పిల్లి సుభాష్‌చంద్రబోస్, వంగా గీత, మార్గాని భరత్‌రామ్, సీఎం ప్రోగ్రాం కో ఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలశిల రఘురాం, జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, ఎమ్మెల్సీలు అనంతబాబు, బొమ్మి ఇజ్రాయెల్, ఎమ్మెల్యేలు కురసాల కన్నబాబు, పొన్నాడ వెంకట సతీష్‌కుమార్, ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, పెండెం దొరబాబు, పర్వత శ్రీపూర్ణచంద్ర ప్రసాద్, జ్యోతుల చంటిబాబు, డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి, కొండేటి చిట్టిబాబు, తలారి వెంకట్రావు, నాగులాపల్లి ధనలక్ష్మి, కలెక్టర్ కృతికా శుక్లా, కాకినాడ నగరాభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, రాజమహేంద్రవరం నగరాభివృద్ధి సంస్థ మాజీ చైర్‌పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు తాడి విజయభాస్కరరెడ్డి, ఆవాల రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

అర్హత ఉంటే పథకాలు ఇంటికే..

- ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు
- అన్నవరప్పాడులో గడప గడపకూ మన ప్రభుత్వం

పెరవలి: అర్హత ఉంటే చాలు ప్రభుత్వ పథకాలు లబ్ధిదారుల ముంగిటకు వచ్చి చేరుతున్నాయని, అటువంటి ప్రభుత్వానికి అందరం అండగా నిలబడదామని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు పేర్కొన్నారు. అన్నవరప్పాడు గ్రామంలో గురువారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆయన ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు వీరమళ్ళు సత్యనారాయణ , సర్పంచ్ పంతం బాల సుందరి, సొసైటీ అధ్యక్షుడు పంతం నాగేశ్వరరావు, పార్టీ అధ్యక్షులు వసంతాడ బుజ్జి, పంతం సత్యనారాయణ (చిన్న) ఉప సర్పంచ్ పులపర్తి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఐ.పంగిడిలో 'గడప గడపకూ'

కొవ్వూరు: ఐ.పంగిడి పంచాయతీలో ఏడో రోజు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర హోమ్ మంత్రి తానేటి వనిత ప్రతి గడపకూ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైఎస్సార్ సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు చొటుపల్లి వీరన్న, ఉప సర్పంచ్ ఉప్పులూరి వెంకట ఫణికృష్ణారావు, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ పోసిన శ్రీలేఖ, వైస్ ఎంపీపీ వీరమళ్ల నారాయుడు, ఎంపీటీసీ సభ్యులు కోనాల వాని, కామన రత్నాజీ, పార్టీ మండల అధ్యక్షుడు సుంకర సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఐ.పంగిడిలో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న హోమ్ మంత్రి తానేటి వనిత



అన్నవరప్పాడులో పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు

ప్రజలకు రక్షిత మంచినీరు అందించేందుకు కృషి

నిడదవోలు రూరల్: ప్రజలకు రక్షిత మంచి నీటిని అందించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు అన్నారు. జల్ జీవన్ మిషన్ పథకంలో భాగంగా పందలపర్రులో రూ.60.20 లక్షలతో నిర్మించే ఓహెచ్‌ఎస్‌ఆర్ ట్యాంకు నిర్మాణం, తాగునీటి కుళాయిలు, పైపులైన్ ఏర్పాటు పనులకు ఎమ్మెల్యే గురువారం శంకుస్థాపన చేసి శిలాఫలకాలను ఆవిష్కరించారు. నియోజకవర్గంలో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు జల్‌జీవన్ మిషన్ పథకంలో భాగంగా రూ.78.19 కోట్లతో పనులు చేపట్టామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తిరుమళ్ల భాగ్యలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు కొయ్యే సూరిబాబు, సర్పంచ్ పులుమంతుల నాగదుర్గ, వైఎస్సార్ సీపీ మండలశాఖ అధ్యక్షుడు అయినీడి పల్లారావు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

స్కూల్ గేమ్స్‌లో విద్యార్థుల ప్రతిభ



ఫుట్‌బాల్ జిల్లా జట్ల ఎంపిక పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ కేవీకే దుర్గారావు, జెడ్పీటీసీ స్వర్ణలత

దేవరపల్లి: ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో దేవరపల్లి అంబటి సత్యనారాయణరావు జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జిల్లా ఫుట్‌బాల్ బాల, బాలికల జట్ల ఎంపిక పోటీలను గురువారం ఎంపీపీ కేవీకే దుర్గారావు, జెడ్పీటీసీ సభ్యురాలు పొట్టి స్వర్ణలత ప్రారంభించారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో 35 పాఠశాలల నుంచి 400 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ పోటీలు హోరాహోరీగా జరిగాయి. ఈ పోటీల్లో ఎంపికైన క్రీడాకారులు నవంబరు 4, 5, 6 తేదీల్లో కర్నూలు జిల్లా ఎమిగ్నూర్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి డి.బాబూరాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కడిమి వీరకుమారి, సొసైటీ అధ్యక్షులు కవల శ్రీనివాస్, హైస్కూలు ప్రాధానోపాధ్యాయురాలు శ్రీలక్ష్మి, శాప్ మాజీ డైరెక్టర్ పేరం రవీంద్రనాథ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు కడిమి రాజు, పీఈటీలు ఓరుగంటి నాగరాజు, ఆచంట వెంకటేశ్వరరావు, ఓరుగంటి రామకృష్ణ, గద్దే చంద్రశేఖర్, బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం



కేదారనాథ్ తండ్రికి చెక్కు అందజేస్తున్న విద్యార్థులు

దేవరపల్లి: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి రాజమహేంద్రవరంలో చికిత్స పొందుతున్న విద్యార్థికి తోటి విద్యార్థులు తమ వంతు సాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. యర్నగూడెంలోని సెయింట్ జోసఫ్ హైస్కూల్లో యూకేజీ చదువుతున్న విద్యార్థి చదలవాడ కేదారనాథ్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి రాజమహేంద్రవరంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్యానికి రూ.3 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పడంతో కుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందుల్లో పడ్డారు. దీంతో పాఠశాలకు చెందిన తోటి విద్యార్థులు తన వంతు సాయంగా రూ.50 వేలు సేకరించి పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ సాజీ థామస్‌కు అందజేశారు. ఈ ఆర్థిక సాయాన్ని గురువారం కేదారనాథ్ తండ్రి విజయ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిస్టర్ ఎలిసీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్తకూ పార్టీలో గుర్తింపు

- ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

గోపాలపురం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. ఇటీవల పార్టీ నూతనంగా జిల్లా అధికార ప్రతినిధిగా ఎంపిక చేసిన మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఎస్‌కే ఖాదర వల్లీని స్థానిక కె.ఎస్.రెడ్డి ఫంక్షన్ హాలో గురువారం ఘనంగా సత్కరించారు. కష్టపడిన కార్యకర్తలకు ఎప్పుడూ పార్టీలో మంచి గుర్తింపు లభిస్తుందని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గన్నమని జనార్దన్, దేవరపల్లి, గోపాలపురం ఎంపీపీలు వుండవల్లి సత్యనారాయణ, కేవీకే దుర్గారావు, జెడ్పీటీసీ సభ్యురాలు కాకులపాటి లలిత, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గోపాలపురంలో ఖాదర్ వల్లీని సత్కరిస్తున్న ఎమ్మెల్యే ప్రజాప్రతినిధులు

183 మద్యం సీసాలు ధ్వంసం

నిడదవోలు: ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిడదవోలు ఎస్‌ఈబీ స్టేషన్ వద్ద గురువారం మద్యం సీసాలను ధ్వంసం చేశారు. 13 కేసుల్లో పట్టుకున్న 183 మద్యం సీసాలను మధ్యవర్తుల సమక్షంలో ధ్వంసం చేశారు. ఎస్‌ఈబీ ఇన్‌స్పెక్టర్ కె.వీరబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

సారాతో వ్యక్తి అరెస్టు

దేవరపల్లి: వెంకటాయపాలెంలో సారా విక్రయిస్తున్న మైనం గంగరాజును గురువారం అరెస్టు చేసి, అతని నుంచి 5 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నట్టు సీఐ డి.సుధ తెలిపారు. గంగరాజును కోర్టుకు హాజరుపర్చగా న్యాయమూర్తి రిమాండ్ విధించినట్టు ఆమె తెలిపారు.

జనసేన నాయకుడి బైండోవర్

నిడదవోలు రూరల్: పందలపర్రులో ప్రభుత్వ కార్యక్రమం నిర్వహణకు ఆటంకం కలిగిస్తున్న జనసేన నాయకుడు ఆకుల నాగేశ్వరరావు బైండోవర్ కేసు నమోదు చేసినట్టు సమిశ్రగూడెం ఎస్సై షేక్ సుభానీ గురువారం తెలిపారు.

క్లుప్తంగా

'నాడు-నేడు' పనులపై సమీక్ష



పనులపై సమీక్షిస్తున్న ఎంఈఓ భగవతి, సమగ్రశిక్షా ఏఈ రాజ్‌కుమార్

నల్లజర్ల: నాడు-నేడు పథకంలో మంజూరైన రెండో దశ పనులపై మండల విద్యావనరుల కేంద్రంలో గురువారం సమీక్ష నిర్వహించారు. ఎంఈఓ-2 భగవతి, సమగ్రశిక్షా ఏఈ రాజ్‌కుమార్ పాల్గొని ఆయా పాఠశాలలో జరుగుతున్న పనులపై ప్రధానోపాధ్యాయులతో చర్చించారు. పనులు దాదాపు చివరి దశకు చేరుకున్నాయని, త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. 30 పాఠశాలలు, 3 అంగన్‌వాడీ కేంద్రాల్లో అదనపు తరగతిగదుల నిర్మాణం, ప్రహరీలు, టాయిలెట్లు, తాగునీరు, పెయింటింగ్, విద్యుత్ సౌకర్యం వంటి పనులు పూర్తి చేయడానికి రూ.7.50 కోట్లు మంజూరయ్యాయని వివరించారు.

హైస్కూల్‌కు మైక్రోస్కోప్ అందజేత

నిడదవోలు రూరల్: నిడదవోలు మానవత సంస్థ ఆధ్వర్యంలో తాడిమళ్ల జెడ్పీ ఉన్నత పాఠశాలకు దాత కొప్పుల వెంకటేశ్వరరావు, సీతా మహాలక్ష్మి దంపతుల ఆర్థిక సహాయం రూ.10 వేల విలువ చేసే మైక్రోస్కోప్‌ను గురువారం సభ్యులు అందజేశారు. మానవత సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలను అధ్యక్షుడు కాజా గంగరాజు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మానవత సంస్థ ఉపాధ్యక్షుడు జీవీఎస్ కృష్ణారావు, కార్యదర్శి ఏవీ రమణ, నాయకులు బయ్యే లక్ష్మణరావు, దారపురెడ్డి సూర్యచంద్రరావు, ముళ్లపూడి సోమరాజు, తన్నీడి బోసు, పెనుగొండ సుబ్బారాయుడు, కృష్ణచైతన్య, కాపకాయల సూర్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కారు బోల్తా

నల్లజర్ల: స్థానిక హైవేలో గంటావారిగూడెం వద్ద ఉదయం 10 గంటలకు ఏలూరు నుంచి రాజమండ్రి వెళ్తున్న కారు డివైడర్‌ను ఢీకొని బోల్తా పడింది. అదే సమయంలో ఎదురుగా వస్తున్న ఆర్టీసీ డ్రైవరు అప్రమత్తమై బస్సును నిలిపివేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ సంఘటనలో డ్రైవరు దుక్కా రవి, మరోక వ్యక్తి టి.హనుమంతరాజు గాయపడగా హైవే అంబులెన్స్‌లో స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తరలించారు. సీఐ రాజు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

పేదలకు కార్పొరేట్ వైద్యం

- హోం మంత్రి తానేటి వనిత
- గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు



తాళ్లపూడిలో మందుల కిట్లు అందజేస్తున్న మంత్రి వనిత



పందలపర్రులో పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు

తాళ్లపూడి: ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తోందని రాష్ట్ర హోం మంత్రి డాక్టర్ తానేటి వనిత అన్నారు. తాళ్లపూడి సచివాలయం-1లో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని మంత్రి సందర్శించారు. వైద్యాధికారి రమణ నాయక్, డాక్టర్ దుర్గాభవాని తదితరులు 590 మందికి పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అందజేయడంతో పాటు వైద్యానికి కూడా పెద్ద పీట వేసిందన్నారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ వర్కర్లు ఏర్పాటు చేసిన పోషకాహార స్టాల్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్ పర్సన్ పోశిన శ్రీలేఖ, సర్పంచ్ నక్కా అనురాధ, మండల కన్వీనర్ కాకర్ల వెంటేశ్వరరావు, ఎంపీడీవో వెంకటరమణ, తహసీల్దార్ టి.రాధిక, పార్టీ మండల గౌరవాధ్యక్షుడు సిద్ధంశెట్టి కృష్ణ, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి రక్ష.. జగనన్న ఆరోగ్య సురక్ష

కొవ్వూరు: ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతమైన జీవనం సాగించాలని, ప్రతి పేదవాడికి వైద్యం మరింత చేరువ కావాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను తీసుకొచ్చారని రాష్ట్ర హోమ్ మంత్రి తానేటి వనిత పేర్కొన్నారు. ఐ.పంగిడిలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని మంత్రి గురువారం సాయంత్రం సందర్శించారు. శిబిరంలో మందుల కిట్లను రోగులకు అందజేశారు. వైఎస్సార్ సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు చౌటుపల్లి వీరన్న,సర్పంచ్ గోశాల నాగర్జున, ఉప సర్ప ంచ్ ఉప్పులూరి వెంకటకృష్ణారావు,మండల పార్టీ అధ్యక్షుడు సుంకర సత్యనారాయణ, జడ్పీ వైస్ చైర్ పర్సన్ పోసిన శ్రీలేఖ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఆరోగ్యానికి రక్ష : ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు

నిడదవోలు రూరల్: రాష్ట్ర ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలన్న లక్ష్యంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు సూచించారు. పందలపర్రు గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు గురువారం ప్రారంభించారు. శిబిరంలో వైద్యులు 627 మందికి పరీక్షలు మందులు అందజేశారు. అంగన్‌వాడీ సిబ్బంది ఏర్పాటుచేసిన పౌష్టికాహార స్టాల్‌ను ఎమ్మెల్యే పరిశీలించారు. సర్పంచ్ పులుమంతుల నాగదుర్గ, ఎంపీపీ తిరుమళ్ల భాగ్యలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు కొయ్యే సూరిబాబు, వైఎస్సార్ సీపీ మండలశాఖ అధ్యక్షుడు అయినీడి పల్లారావులు నాయకులు పాల్గొన్నారు.

నల్లజర్ల: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని ఘంటావారిగూడెంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. నల్లజర్ల సొసైటీఅధ్యక్షుడు కారుమంచి రమేష్, సర్పంచ్ రాజులపాటి సుభాషిణి, ఎంపీటీసీ యలమర్తి సూర్యకుమారి శిబిరాన్ని ప్రారంభించారు. మొత్తం 571మందికి వైద్య పరీక్షలు చేశారు.

ముత్యాలవారిపాలెంలో..

పెరవలి: ముత్యాలవారిపాలెంలో గురువారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్ పరిశీలించారు. ఈ వైద్య శిబిరంలో 380 మందికి పరీక్షలు చేసి, మందులు అందించారు. సర్పంచ్ కేతా త్రిమూర్తులు, సొసైటీ అధ్యక్షులు వేండ్ర ఏసు, ఎంపీటీసీ గండేపల్లి రామకృష్ణ, వేండ్ర శ్రీను, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

నేడు నెలటూరులో..

చాగల్లు: నెలటూరు సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష వైద్య శిబిరం శుక్రవారం ఉదయం 8.30 గంటలకు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్టు ఎంపీడీవో బి.రాంప్రసాద్ తెలిపారు. సచివాలయ పరిధిలోని ప్రజలు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సుస్వాగతం..



కాకినాడ జిల్లా సామర్లకోట ఈటీసీ లేఅవుట్‌లోని జగనన్న కాలనీలో పూర్తయిన ఇళ్లకు గృహ ప్రవేశాలు చేసి రాష్ట్ర వ్యాప్త కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. తాడేపల్లి నుంచి హెలికాప్టర్‌లో సామర్లకోట వచ్చిన ఆయనకు గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు స్వాగతం పలికారు.

ఇంటర్ సర్టిఫికెట్లు సిద్ధం

నిడదవోలు : ఈఏడాది మార్చిలో జరిగిన పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులు కళాశాలకు వచ్చి సర్టిఫికెట్లు తీసుకోవాలని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి.మేరిసుజాత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాల పనిదినాల్లో వచ్చి సర్టిఫికెట్లు తీసుకోవాలని ఆమె కోరారు.

ప్రతి ధాన్యపు గింజనూ కొనుగోలు చేస్తాం

- హోమ్ మంత్రి తానేటి వనిత
- కాపవరంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



కాపవరంలో దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న హోమ్ మంత్రి వనిత, కలెక్టర్ మాధవీలత, జేసీ తేజ్‌భరత్

కొవ్వూరు: రైతుల నుంచి ప్రతి ఒక్క ధాన్యపు గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రాష్ట్ర హోమ్ మంత్రి తానేటి వనిత పేర్కొన్నారు. గురువారం కాపవరం గ్రామ ఆర్‌బీకేలో జిల్లాలో మొదటి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. గ్రామంలో జగనన్న కాలనీలో నిర్వహించిన గృహ మహోత్సవం కార్యక్రమానికి హాజరైన మంత్రి ముందుగా ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులకు విత్తనం నుంచి పంట విక్రయం వరకు ప్రభుత్వ అండగా ఉంటూ ఆర్థిక భరోసాను అందిస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ కె.మాధవీలత మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో 231 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నామన్నారు. ఈ సీజన్‌లో 4.40లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా నిర్దేశించామన్నారు. ధాన్యం కొనుగోళ్లలో రైతులు తమ సమస్యలు, ఫిర్యాదులను స్వీకరించేందుకు జిల్లా, డివిజన్, మండల స్థాయిలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశామన్నారు. ప్రతీ తహసీల్దార్ కార్యాలయాల్లోను తేమ శాతాన్ని పరీక్షించే మాయిశ్చర్ మిషన్ అందుబాటులో ఉంచామన్నారు. జేసీ ఎన్.తేజ్ భరత్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో పండించిన ధాన్యానికి ప్రభుత్వం పూర్తిస్థాయి మద్దతు ధర అందిస్తుందన్నారు. మిల్లర్లుకు అందించిన గన్ని బ్యాగులు ఆధారం లక్ష్యాలను ఇచ్చామన్నారు. ధాన్యం అమ్ముకున్న 21 రోజుల్లో సొమ్ములు రైతుల ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఆర్డీవో ఎస్.మల్లిబాబు, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ ఎ.కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి బి.విజయభాస్కర్, జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఎస్.మాధవరావు, ఏడీ పి.చంద్రశేఖర్, జెడ్పీ వైస్ చైర్ పర్సన్ పోసిన శ్రీలేఖ, స్థానిక సొసైటీ అధ్యక్షుడు సుంకర సత్యనారాయణ, సర్పంచ్ సుంకర పద్మిని, డ్వామా పీడీ పి.జగదాంబ, డీఎల్‌డీవో వి.శాంతమణి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల విరాళం



విరాళం అందజేస్తున్న కరస్పాండెంట్ చెల్లారావు

నల్లజర్ల: వృద్ధులు అనాధ పిల్లల ఆశ్రమానికి విద్యార్థులు రూ.30వేలు విరాళం అందజేశారు. ఏలూరు జిల్లా ఉంగుటూరులో ఒక ఎకరం విస్తీర్ణంలో రూ.4కోట్లతో మానవత సంస్థ, ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న వృద్ధులు, అనాధ పిల్లల ఆశ్రమం (ఆనందనిలయం)కు నల్లజర్ల మండలం అనంతపల్లిలో ఉషోదయ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు రూ.30వేలు సేకరించి గురువారం అందజేసినట్టు ఆ స్కూలు కరస్పాండెంట్ మీసాల శ్రీనివాస చెల్లారావు, హెచ్ఎం లక్ష్మి తెలిపారు. ఆశ్రమ నిర్వహణ కమిటీ సభ్యులు గుణ్ణం బుల్లెబ్బాయి, సలాది ప్రకాష్‌లకు ఈ మొత్తాన్ని అందజేసినట్టు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పెరవలి: కానూరు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్టు ఆశాఖ డీఈ బి.వీరభద్రరావు ఒక ప్రకటనలో తెలిపారు. కానూరు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని నడుపల్లి, నడుపల్లి కోట, కానూరు అగ్రహారం, ఉసులుమర్రు, ముక్కామల ఫీడర్ పరిధిలో గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

నిడదవోలు: పట్టణంలోని 11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ ఈఈ బి.వీరభద్రరావు తెలిపారు. పట్టణంలో రామ్‌నగర్, పాటిమీద, పోలీస్‌స్టేషన్ ఏరియా, మెయిన్‌రోడ్, గణపతి సెంటర్, యర్నగూడెం రోడ్డు ఏరియాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఆయన తెలిపారు.